ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామం నరసన్నపేటలో
వెలగని వీధిలైట్లు
7 పేజీలో...

స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 18-11-2026 పేజీలు : 16

నవంబర్ 19న సిద్దిపేటలో...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- సభకు భారీగా తరలిరానున్న ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు..
- సభ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



12 పేజీలో...

పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న చేయూత పింఛన్లు



- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

విజన్ ఆంధ్ర – సిర్గాపూర్, నవంబర్ 17: సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

7 పేజీలో...

మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో
అక్రమాల ఆరోపణలు
నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

బెల్లంపల్లి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి మండలం బుదకుర్ద్ గ్రామపంచాయతీలో మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వ్యవహారం కలకలం రేపుతోంది. సరైన దరఖాస్తులు, ఆధారాలు, సంబంధిత రికార్డులు లేకుండానే మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయగా, కంప్యూటర్ ఆపరేటర్‌పైనా చర్యలు తీసుకున్నారు. గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు అధికారులు రికార్డులను పరిశీలించారు. బుదకుర్ద్ గ్రామానికి చెందినవారు కాని, గ్రామంలో మరణించని వ్యక్తుల పేర్లతోనూ ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో పంచాయతీ కార్యదర్శులు సాదుల్లా, శ్రీనివాస్, సాయిరాం, స్నిగ్ధలను సస్పెండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనుపైనా చర్యలు తీసుకున్నారు. పత్రాల జారీలో ప్రధాన సూత్రధారి గా అనుమానిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను ప్రత్యేక దర్యాప్తు చేపట్టనున్నట్లు సమాచారం ఇప్పటివరకు సుమారు 31 మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు సమాచారం ఒక్కో ధ్రువీకరణ పత్రం జారీకి ఎంత మొత్తంలో నగదు వసూలు చేశారు. ఈ పత్రాలను ఏ అవసరాల కోసం వినియోగించారు. అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పత్రాలు ఎలా జారీ అయ్యాయి. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది. అనే విషయాలు పూర్తిస్థాయి విచారణలో వెల్లడికావాల్సి ఉంది.

'అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు'
-మంత్రి వివేక్ వెంకటస్వామి



రామకృష్ణాపూర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని,పార్టీలతో సంబంధం లేకుండా నిజమైన అర్హులకు ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.

4 పేజీలో...

విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి



దగ్గుల మధుకుమార్ నస్పూర్ మార్టిన్ గ్రామ స్కూల్ ఘటనపై ఎంఈఓకు బీఆర్ఎస్వీ నేతల ఫిర్యాదు

నస్పూర్(మంచిర్యాల), నవంబర్ 17(విజన్ ఆంధ్ర) : నస్పూర్ పట్టణంలోని మార్టిన్ గ్రామ స్కూల్లో ఓ విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ (దీ=నా) నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుల మధుకుమార్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మంగళవారం ఆయన నాయకులతో కలిసి మండల విద్యాధికారి (ఎంఈఓ) కి వినతిపత్రం సమర్పించి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మధుకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, వారిని తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే ఇలా అమానుషంగా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత పాఠశాల యాజమాన్యంపై మరియు దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడిపై విద్యాశాఖ అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత విద్యార్థి కుటుంబానికి బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మృతి చెందిన యువకుల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 17(విజన్ ఆంధ్ర): ఇటీవల గుడిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు అండగా నిలిచారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ మరియు 31వ డివిజన్‌లకు చెందిన యువకులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ఎమ్మెల్యే గారు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాలకు తక్షణ భరోసా కల్పిస్తూ, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పంపిన ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు పార్టీ మరియు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇంఛార్జి నూకల రమేష్, 31వ



డివిజన్ కార్పొరేటర్ తాళ్ల సంపత్ రెడ్డి, 3వ డివిజన్ నాయకులు పత్తి వెంకటేష్ మరియు ఇతర స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశుగ్రాసం సాగు చేస్తే ఎకరానికి 14 వేల ఆర్థిక సహాయం

- ఎల్ నినో ప్రభావం మూలంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- పశువైద్యాధిఖికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్



జన్నారం, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : పశుగ్రాసం సాగు చేస్తే ప్రభుత్వం రైతులకు 14 వేల ఆర్థిక సహాయం అందిస్తుందని జన్నారం మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ తెలిపారు.

మంగళవారం రోజున ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఎల్ నినో ప్రభావం మూలంగా పశువులకు పచ్చిమేత కొరత ఏర్పడకుండా, పశుసంపదను కాపాడడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పశుగ్రాసం సాగు ను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మండలంలోని రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పశుగ్రాసం సాగు చేస్తే ఎకరానికి 14 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ పథకానికి అర్హులైన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా వివరా లు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డుతో మండలకేంద్రంలోని ప్రభుత్వ పశువైద్య కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా వేసవి, వాతావరణమార్పుల నేపథ్యంలో పశువుల కు పచ్చిమేతతో పాటు తాగు నీటి సౌకర్యం కల్పిం చడం ఎంతో ముఖ్యమని ప్రతి గ్రామంలో నీటి తొట్టెలు ఏర్పాటు చేసి, వాటిలో నిరంతరం నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రజా ప్రభుత్వం మరో ముందడుగు



- తొర్రూరు మండలం, మున్సిపాలిటీలో 1,169 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..
- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రజలు..
- నూతన పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం..

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 17(విజన్ ఆంధ్ర) : తొర్రూరు: అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.

తొర్రూరు పట్టణ కేంద్రంలోని రామా ఉపేంద్రమ్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తొర్రూరు మండలానికి చెందిన 865 మంది, తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 304 మంది కలిపి మొత్తం 1,169 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .

కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి తొర్రూరు మండల, పట్టణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని, ఆప్యాయతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు, వితంతువులు, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన పింఛన్లను మంజూరు చేస్తోందని తెలిపారు.

తొర్రూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1,169 మంది అర్హులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రతి నెలా అందే పింఛన్ సొమ్ము లబ్ధిదారుల దైనందిన జీవితానికి ఆర్థిక చేయూతగా నిలుస్తుందని, ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు సామాజిక భద్రతకు భరోసా కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

నూతన పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమకు ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలను గుర్తించి పింఛన్లు మంజూరు చేయించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల, పట్టణ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హుస్నాబాద్ –హనుమకొండ మార్గంలో

బస్సుల కొరత

- ఉదయం బస్సులు లేక ప్రయాణికుల విద్యార్థుల తీవ్ర అవస్థలు

- రవాణామంత్రి స్పందించి అదనపు బస్సులు నడిపించాలని ఉద్యోగులు

విద్యార్థులు ప్రయాణికుల విజ్ఞప్తి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 17 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్ నుండి హనుమకొండకు ఉదయం సమయములో సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు విద్యార్థులు ఆస్పత్రులకు వెళ్లే రోగులు రోజు కూలి పనులకు వెళ్లే కార్మికులు బస్సుల కోసం గంటల తరపున వేచి చూడాల్సి వస్తుందని సమయం వృధా అవుతుందని సమయానికి చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా రవాణాపై ఆధారపడి సామాన్య ప్రయాణికులకు బస్సుల కొరతతో తీవ్ర ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఉదయం సమయంలో హనుమకొండకు వెళ్లే ప్రయాణికుల రద్దీ అధికం ఉండగా అందుకు అనుకూలంగా బస్సులు నడపకపోవడంతో బస్టాండ్లో గంటల తరబడి సమయం వృధా అవుతుందని దింతో రద్దీ పెరగడంతో ఎప్పుడో ఒకసారి వచ్చి బస్సుకు రద్దీతో పెరుగుతుందని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సమయానికి బస్సులు నడపడంతో పాటు అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిరోజు ఇదే పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఇలాఖాలోని ప్రయాణికులకు ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఇబ్బందులను గుర్తించి, బస్సుల కొరత కార్లలో పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రవాణా సౌకర్యం మెరుగుపరచాలని హనుమకొండకు అదనపు బస్సులను నడిపించాలని, ప్రయాణికుల సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపించి అదనపు బస్సులు నడిపించాలని ప్రయాణికులు మంత్రిని కోరుతున్నారు.



ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,

- రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సంబంధించి క్రీడాకారుల వసతి ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా బోయపల్లి సమీపంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల–1ను సందర్శించి క్రీడాకారుల బస కోసం ఏర్పాటు చేస్తున్న వసతి గదులు, డార్మిటరీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

డిసెంబర్ 11 నుండి 22 వరకు నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్రీడాకారులకు నాణ్యమైన వసతి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జితేందర్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.నిర్మలా, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఛత్రు నాయక్, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

ఆదిలాబాద్ అర్బన్, నవంబర్ 17(విజన్ ఆంధ్ర): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్మదీక్ష నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సామూహిక సాధారణ సెలవు కార్యక్రమంలో భాగంగా ఈ ధర్మదీక్ష చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో వెంటనే చర్చలు జరిపి, పాత పెన్షన్ పునరుద్ధరణపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శాంతియుతంగా నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు సెర్పూర్ సత్యనారాయణ, చవాన్ నరేశ్, చిలుక పోచన్న, దీపక్, శారద, శ్రీలత, విజయ్ శేఖర్, సందీప్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.




సహజ ప్రసవాలపై జాతీయ స్థాయి అవగాహన నడక'ను విజయవంతం చేయాలి

విజన్ ఆంధ్ర,ఆదిలాబాద్ డెస్క్ నవంబర్ 17 : సాధారణ ప్రసవాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు సొసైటీ ఆఫ్ మిడ్‌వైవ్స్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 22, 2026న "నేషన్‌వైడ్ వాక్ ఫర్ నేచురల్ బర్తింగ్" (సహజ ప్రసవాలపై జాతీయ స్థాయి అవగాహన నడక) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆడే క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ... ఈ అవగాహన నడక ముఖ్య ఉద్దేశ్యం 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల యువత మరియు సాధారణ ప్రజలకు సహజ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలు, వాటి ఆవశ్యకతను వివరించడమని పేర్కొన్నారు కనుక

బోథ్ నియోజవర్గం పరిధిలోకి అన్ని గ్రామాల యువతి యువకులులి ఈ నడకలో పాల్గొనని విజయవంతం చేయాలి అని దీనికి ఎటువంటి రుసుము లేదని, లిరెడ్ క్రాస్ వాలంటీర్లు, యువత, మరియు పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొనిలి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



కార్యక్రమ వివరాలు తేదీ: 22 నవంబర్ 2026 (ఆదివారం)

రోజు సమయం: ఉదయం 6:00 / 6:30 నుండి 7:30 గంటల వరకువేదిక: ఆదిలాబాద్ పట్టణం లో ప్రవేశం ఉచితం మరియు స్వచ్ఛందం

రిజిస్ట్రేషన్ ఉ సంప్రదించవలసిన వివరాలు:

ఆసక్తి గల వారు పోస్టర్‌లోని QRకోడ్‌ను స్కాన్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చు లేదా ఈ క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు:

సౌత్ జోన్: ఫాతిమా జూలియట్ – 9985397125

వెస్ట్ జోన్ : రూత్ జోషిలా – 9440562290

నార్త్ జోన్ : రోహిణి నగారే – 7263968890

ఈస్ట్ జోన్ : మితాలి అధికారి – 9434942534

ఇతర వివరాలకు: డి. స్టెల్లా – 8978944548 అని సంప్రదించాలి తెలిపారు

‘అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు’

-మంత్రి వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని, పార్టీలతో సంబంధం లేకుండా నిజమైన అర్హులకు ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. స్థానిక క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.వి.ఆర్ గార్డెన్ వేదికగా పెన్షన్ పత్రాలను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ త్వరలోనే మందమర్రిలో ఆరు ఎకరాల సింగరేణి స్థలంలో ఆరువందల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అర్హులైన పేద ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో యాభై పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అప్పటి బీఆర్ఎస్ చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూ,సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇంకా ఎవరైనా నిజంగా అర్హులు ఉంటే ప్రజా వాణి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రయ్య,డిఆర్డివో కిషన్,క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షుడు రాజు,చైర్ పర్సన్ సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ సరిత,వివిధ వార్డుల కౌన్సిలర్లు,మండల,గ్రామ స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

17 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ పత్రాల పంపిణీ

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

- మునిదేవునిపల్లి సర్పంచ్ డప్పు కృష్ణ..



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 17) : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పింఛన్లకు సంబంధించి మంగళవారం మునిదేవునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ డప్పు కృష్ణ పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు నూతనంగా మంజూరైన పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డప్పు కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంతో నూతన పెన్షన్ లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది.

చౌటకూర్‌లో చేయూత పింఛన్ పత్రాల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేసిన గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి



చౌటకూర్ నవంబర్ 17 విజన్ ఆంధ్ర: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు చౌటకూర్ గ్రామంలో చేయూత పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన వారికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవనోపాధికి ఎంతో తోడ్పడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని, పింఛన్ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి. సుభాష్ రెడ్డి, ఎంపీడీవో శంకర్, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కళాలి రామా గౌడ్, ఉపసర్పంచ్ దమ్మి నాగరాణి కృష్ణ, వార్డు సభ్యులు గోరేమియా, జైపాల్ రెడ్డి, కొజ్జా లక్ష్మయ్య, ఏలియా, ప్యాట గంగారం, బాలు, మల్లేశం, అభిలాష్, డప్పు అశోక్, చక్రపాణి, నాయకులు కొలుకూరి మొగులయ్య, మహేష్, చేయూత పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- నవాబ్‌పేట మండలంలో 861 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు

- విద్య, ఆలయ అభివృద్ధి, వేసవిలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

మహబూబ్‌నగర్ : గత ఏడెనిమిదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పిస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మంగళవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో నవాబ్‌పేట మండలానికి కొత్తగా మంజూరైన 861 చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారి దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

జడ్చర్ల నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నవాబ్‌పేట పాఠశాలలో రూ.38 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేశామని, బాలికల కోసం భోజనశాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నవాబ్‌పేటకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించామని, ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

నియోజకవర్గంలో విద్యాసంస్థల విస్తరణకు కృషి చేస్తున్నామని, బాసర తరహాలో మరో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పెద్దయపల్లి వద్ద యంగ్ ఇండియా స్కూల్, బాలానగర్‌లో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

పింఛన్లు పొందుతున్న ఒంటరి మహిళలు, భర్తలను కోల్పోయిన మహిళలు కుటుంబ పోషణ, పిల్లల చదువుల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అటువంటి కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు తాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ఐదు ఎకరాల భూమి కేటాయించే అంశంపై అటవీ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ఈ ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అప్పన్నపల్లి అటవీ ప్రాంతం మీదుగా ఫతేపూర్ మైసమ్మ ఆలయానికి పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనను పర్యాటక శాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ మార్గం అభివృద్ధి చెందితే ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో పాటు స్థానికంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్నందున గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ నెల 25వ తేదీ తర్వాత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను సమీక్షించాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పింఛన్లతో అర్హులకు ఆర్థిక భరోసా: కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు మెరుగైన జీవనం సాగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నరసింహులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణిపై ఏసీబీ సంచలన దాడులు!



- రూ. 6.76 కోట్ల అక్రమాస్తులు గుర్తింపు

- ఇల్లు, ఆఫీస్, బినామీల ఇళ్లలో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 16, విజన్ ఆంధ్ర :రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణిపై ఏసీబీ అధికారులు సంచలన దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలతో ఆమెపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. సోమవారం ఆమె ఇల్లు, కార్యాలయంతో పాటు బంధువులు, అనుచరులు, బినామీలకు సంబంధించిన 8 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

సోదాల్లో బయటపడ్డ స్థిరాస్తులు: సోదాల్లో స్థిరాస్తులకు సంబంధించిన పలు కీలక పత్రాలు బయటపడ్డాయి. జడ్చర్లలో 283.11 గజాల ఓపెన్ ప్లాట్, పాలకుర్తి (జనగాం జిల్లా)లో 424 గజాల ఓపెన్ ప్లాట్ – మొత్తం విలువ రూ. 87,67,000, అత్తాపూర్‌లో రూ. 63 లక్షల విలువైన రెసిడెన్షియల్ ఫ్లాట్, అత్తాపూర్‌లోనే రూ. 2,45,00,000 విలువైన జీ+2 భవనం, కొయిల్ కొండ మండలంలో 1.10 ఎకరాల వ్యవసాయ భూమి – విలువ రూ. 29,70,000 గుర్తించారు. వీటి మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే చాలా ఎక్కువ ఉంటుందని ఏసీబీ అధికారులు తెలిపారు.

చరాస్తులు, పెట్టుబడులు:

నగదు రూ. 5,47,500, తుల్జా భవానీ వైన్స్, మహబూబ్ నగర్‌లో రూ. 50 లక్షల పెట్టుబడి, షేర్లలో రూ. 1,30,00,000 పెట్టుబడి, బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 7,97,238, 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు – విలువ రూ. 2,54,000, మహీంద్రా ఎక్స్‌యూవీ 700, హ్యుందాయ్ క్రెటా కార్లతో సహా రెండు ఫోర్ వీలర్లు, రెండు టూ వీలర్లు – మొత్తం రూ. 50 లక్షలు, గృహోపకరణాలు రూ. 5,10,000 గుర్తించారు.

మొత్తం ఆస్తుల విలువ రూ. 6,76,45,738గా ఏసీబీ అంచనా వేసింది. ఇంకా అదనపు ఆస్తులపై విచారణ కొనసాగుతోంది.

గతంలో లంచం కేసులో అరెస్ట్:

ఇదిలా ఉండగా గత సెప్టెంబర్ 30న ఆమెపై మరో కేసు నమోదైంది. మొయినాబాద్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిణిగా పనిచేస్తుండగా పంచాయతీ కార్యదర్శి ద్వారా రూ. 75,000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

ప్రస్తుత కేసులో ఆమెను హైదరాబాద్‌లోని ప్రత్యేక న్యాయస్థానం ముందు పీటీ వారెంట్‌పై హాజరుపరచనున్నట్లు ఏసీబీ తెలిపింది. కేసు దర్యాప్తులో ఉంది.

లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగుల గురించి తెలియజేయడానికి ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు, వాట్సాప్ 9440446106 కు సంప్రదించాలని ఏసీబీ కోరింది.

తెలంగాణ సంస్కృతి నృత్యంతో రాష్ట్రస్థాయికి కాటారం విద్యార్థినులు

కాటారం, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన జిల్లా యువజన ఉత్సవాల్లో కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సింగరేణి ఇల్లందు క్లబ్‌లో జిల్లా యువజన, క్రీడలు మరియు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాకారుల ఎంపిక పోటీల్లో జడ్పీహెచ్ఎస్ కాటారం పాఠశాలకు చెందిన స్రవంతి బృందం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ బాలికలను అభినందించారు. విద్యార్థినుల తల్లిదండ్రులు సైతం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, డీవైఎస్ఓ రాజు పాల్గొన్నారు. విద్యార్థినులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు రాజునాయక్, కవిత, సుజాత, శ్రీధర్, విజయలక్ష్మి తదితరులను అభినందించారు

గోమాతను పూజించే భూమి పావనం

- గోపాష్టమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...

నిజామాబాదు నవంబర్17:(విజన్ ఆంధ్ర) సనాతన ధర్మంలో గోమాతను, స్త్రీని పూజించే భూమి పావనమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గోశాల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గోపాల్ బాగ్ లో గోపాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం వస్తుందన్నారు.

ఇందూరు గోశాలకు దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఈ గోశాలకు సుమారు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. భవిష్యత్తులో గోశాలకు ఎటువంటి అవసరం ఉన్నా..తాను ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోశాల కమిటీ అధ్యక్షులు పవన్ కేడియా, ట్రస్ట్ అధ్యక్షులు కైలాష్ గోయెంకా, కార్యదర్శులు మాస్టర్ శంకర్, కమల్ ఇనాని, కోశాధికారి ధన్పాల్



శ్రీనివాస్, సీనియర్ ట్రస్ట్ మెంబర్ ప్రదీప్ జై భీమానీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్త, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ధన్ పాల్ దత్తు బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా జానపద కళాకారులపై దాడి తెలంగాణ సంస్కృతిపై దాడి

- కళాకారుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం - దాడి ఘటనపై కళాకారులు, మేధావుల గళమెత్తిన నిరసన

హైదరాబాద్, నవంబర్ (16) విజన్ ఆంధ్ర : తెలంగాణ జానపద మహిళా కళాకారులపై జరిగిన అవమానకర దాడి ఘటనపై కళాలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది, మహిళా కళాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎంతమాత్రం సహించబోమని, కళాకారులపై దాడి అంటే తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేయడమేనని వక్తలు తీవ్రంగా హెచ్చరించారు, తెలంగాణ వికాస సమితి కవులు, కళాకారుల ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మిద్దెల సందీప్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి కవులు, గాయకులు, జానపద కళాకారులు, రచయితలు, జర్నలిస్టులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై మహిళా కళాకారులపై జరిగిన దాడి ఘటనను ముక్తకంఠంతో ఖండించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ మట్టి వరిమళాన్ని, ఇక్కడి జీవన సంస్కృతిని,



సంప్రదాయాలను తమ ఆటపాటలతో ప్రపంచానికి పరిచయం చేస్తున్న జానపద కళాకారులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు, ముఖ్యంగా మహిళా కళాకారులను అవమానించడం వారి వ్యక్తిగత గౌరవాన్ని కించపరచడమే కాకుండా, తెలంగాణ కళా వైభవాన్ని అవహేళన చేయడమేనని స్పష్టం చేశారు, తెలంగాణ జానపద కళలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తున్న తరుణంలో, ఆ కళలను కాపాడుతూ భావితరాలకు వారసత్వంగా అందిస్తున్న కళాకారులకే అవమానాలు ఎదురవడం విచార కరమన్నారు, కళాకారులు కేవలం వినోదాన్ని పంచే వ్యక్తులు కాదని, సమాజ చరిత్రను, ప్రజల జీవన విధానాన్ని, సంస్కృతి సంప్రదాయాలను తమ కళారూపాల ద్వారా తరతరాలకు అందించే సజీవ సాంస్కృతిక వారసులని పేర్కొన్నారు, మహిళా కళాకారులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం, వారిని అవమానించడం, దాడులకు పాల్పడడం వంటి చర్యలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు, ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, కళాకారులకు సమాజంలో సముచిత గౌరవం కల్పించడంతో పాటు, మహిళా కళాకారుల భద్రతకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు, కళాకారుల గొంతుకను అణచలేరు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయలేరు, మహిళా కళాకారుల గౌరవం, కళాకారుల హక్కులు, తెలంగాణ జానపద కళల పరిరక్షణ కోసం కళాలోకం ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని సమావేశం పిలుపునిచ్చింది, కళాకారులపై జరిగే అవమానాలు, దాడులపై సమాజం మౌనంగా ఉండకూడదని స్పష్టం చేసింది, ఈ సమావేశంలో కవయిత్రి శ్యామల, కవి గాయకులు కొదాటి శ్రీను, తెలంగాణ వికాస సమితి వ్యవస్థాపకులు విజయానంద్, పతిపాటి రామనాకర్, కవి గాయకులు మనుకోట ప్రసాద్, దాసరి శ్రీనివాస్, రేఖ, ప్రత్యూష, రాచకొండ రమేష్, సుధా, సరిత, కవి గోగు శ్యామల తదితరులు పాల్గొన్నారు



సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కళాశాల హాస్టల్ ఆకస్మికంగా ఎమ్మెల్యే తనిఖీ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) :ఆర్మూర్ డివిజన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కళాశాల హాస్టల్ను మంగళవారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన వసతి మరియు నాణ్యత గురించి అడిగి తెలుసుకోవడం అలాగే స్వయంగా భోజనం చేసి రుచి నాణ్యత తెలుసుకోవడం భోజన బిల్లులు మరియు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను అడిగి తెలుసుకున్నారు. భోజనం బిల్లులు మరియు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను అడిగి తెలుసుకున్నారు.
పిల్లలని సొంత పిల్లలుగా భావించి భోజన మరియు వసతి కల్పించాలని ఈరోజు గురుకులాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అలాగే పక్కన నిర్మితమవుతున్న ఏ టి సి భవన పనులను చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు మందుల బాలు. కలికోట గంగాధర్ వివేక్. ఉదయ్. అరుణ్ తదితరులు. పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం...

- 605 నూతన చేయూత పత్రాలు పంపిణీ


సదాశివపేట: విజన్ ఆంధ్ర : పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపినట్టుగా ఉందని సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ,హెచ్. రేణుక చిరంజీవి అన్నారు. మంగళవారం సదాశివపేట పట్టణంలోని బసవ సేవ సదన్ ఫంక్షన్ హాల్లో సదాశివ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన చేయూత పింఛన్లకు అర్హులైన,605 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా మంజూరైన పింఛన్ల నగదు ఈ నెల 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత కార్మికులు,గీత కార్మికులు తదితర వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,కోఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ.4 కోట్ల 65 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) :ఆర్మూర్ నియోజకవర్గంలోని దేగం గ్రామం నుంచి గోదావరి నది వరకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో నాలుగు కోట్ల 65 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి గారు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి గోదావరి నదికి వెళ్లేందుకు సరియైన రహదారి సౌకర్యం లేక దేగం గ్రామ ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని దాదాపు 50 ఏళ్లుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి కలను కేసీఆర్ గారి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సహకారం చేసిందని పేర్కొన్నారు గోదావరి నదికి రైతులు పొలాలకు రాకపోకలు సులభతరం చేసేలా బిటీ రోడ్డు రహదారిని నిర్మించడం ద్వారా గ్రామ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా దేగం గ్రామం నుంచి గోదావరి నది వరకు నిర్మించిన బీటీ రోడ్డు జీవన్ రెడ్డి గారు స్వయంగా పరిశీలించారు అనంతరం గోదావరి నది సమీపంలో శివాలయంలో నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని స్వామివారి పూజలు నిర్వహించారు. కలను సహకారం చేసి గోదావరి నది వెళ్లే రహదారి సౌకర్యాన్ని కల్పించిన కేసీఆర్ గారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని జీవన్ రెడ్డి గారు పేర్కొన్నారు.
బిఆర్ఎస్ పార్టీ నాయకులు గణేష్ గారు గంగారెడ్డి గారు మైపాల్ గారు ధర్మపురి గారు తిరుపతి గారు. రాజేశ్వర్ గారు మరియు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ హిందూ పరిషత్ హనుమాన్ గోశాల ఆధ్వర్యంలో గోపాష్టమి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండలంలోని హనుమాన్ గోశాల మరియు క్షత్రియ స్కూల్లో గోపాష్టమి కార్యక్రమం నిర్వహించారు. గోప అంటే ఆవులను కాచేవాడు లేదా గోపాల కృష్ణుడు అష్టమి అంటే చంద్రమాన కార్యక్రమంలో ఎనిమిదో రోజు కృష్ణుడు తన బాల్యంలో ఆయనకు ఐదేళ్లు నిండిన తర్వాత తొలిసారి బలరాముడుతో కలిసి అడవికి ఆవులను మేపడానికి వెళ్ళిన రోజు ఇదేనని పురాణాలు చెబుతున్నాయి అని అన్నారు గోపాష్టమి అనేది దీపావళి తర్వాత కార్తీకమాసం శుక్ల పక్ష అష్టమిని గోపాష్టమిగా ఈ లీలనే గోచారణ లీల అంటారు శ్రీకృష్ణుడు తన చిటికన వేలుతో గోవర్ధనగిరి ఎత్తి బృందావన ప్రజలను గోవులను కాపాడింది కూడా ఈ పర్వదినమే అని విశ్వసిస్తారు ఈ సందర్భంగా గోమాతల గొప్పతనాన్ని హిందూ ధర్మంలో వాటి పవిత్రతను వివరిస్తూ గోమాతలకు పూజలు నిర్వహించి సన్మానం చేయడం జరిగింది. హిందూ ధర్మంలో గోవుల గోమాతగా తల్లిగా భావిస్తారు గోమాతలో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారు కాబట్టి గోమాతను పూజిస్తే సకల దేవులను పూజించిన ఫలితం వస్తుంది అలాగే గావో విశిష్ట మాతరమంటే గోమాత అంటే విశ్వానికి తల్లి లాంటిది కావున గోమాతను పూజించడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ఆహారం అందించడం సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వహకులు. తెలిపారు గోరక్షణ గో సేవ మన సంస్కృతిలో భాగమని ప్రతి ఒక్కరూ గోమాతల సంరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్. శ్రీ లక్ష్మీ గారు జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్



గారు జిల్లా విశేష సంపర్క ప్రముఖ అల్జాపూర్ అక్షయ్ గారు నగర కార్యదర్శి కె రవి గారు ఉపాధ్యక్షులు కన్నాల ప్రేమ్ గారు సహకార దర్శి కరణ్ గారు ప్రవీణ్ గారు సచిన్ గారు సాయి గారు మీ లన్ గారు అరవింద్ గారు నరేందర్ గారు శ్రవణ్ గారు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

అధునాతన లాపరోస్కోపిక్, రోబోటిక్ మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ



నిజామాబాద్ నవంబర్ 17:(విజన్ ఆంధ్ర): ఆధునిక వైద్యరంగంలో లాపరోస్కోపిక్, రోబోటిక్ మినిమల్లీ ఇన్వేసివ్ శస్త్రచికిత్సా విధానాల్లో వస్తున్న సాంకేతిక అభివృద్ధి వైద్య చికిత్సలో సరికొత్త మార్పులకు నాంది పలుకుతోందనీ డాక్టర్ ఎం సుధీర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని యశోద కన్సల్టెన్సీ నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ

జీర్ణకోశ శస్త్రచికిత్సలో సరికొత్త శకం

ఈ ఆధునిక విధానాలు జీర్ణకోశ సంబంధిత వ్యాధుల చికిత్సలో మరింత ఖచ్చితత్వం, మెరుగైన దృశ్య స్పష్టత మరియు మెరుగైన శస్త్రచికిత్స ఫలితాలను అందించేందుకు దోహదపడుతున్నాయి. ఆహారనాళం, కడుపు, కాలేయం, పిత్తాశయం, క్లోమగ్రంథి, చిన్నపేగు, పెద్దపేగు మరియు పురీషనాళానికి సంబంధించిన అనేక వ్యాధులకు అధునాతన లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా ఉపయోగించబడుతున్నాయి. హై–డెఫినిషన్ 3ఉ విజువలైజేషన్, అత్యాధునిక శస్త్రచికిత్సా పరికరాలు మరియు మెరుగైన కదలికల సామర్థ్యం కలిగిన సాంకేతికతతో, చిన్న కోతల ద్వారానే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా మరింత ఖచ్చితత్వంతో నిర్వహించడం సాధ్యమవుతోంది.

మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు:
చిన్న కోతలతో శస్త్రచికిత్స,తగిన రోగుల్లో శస్త్రచికిత్స అనంతర నొప్పి తగ్గడం,కొన్ని శస్త్రచికిత్సల్లో రక్తస్రావం తగ్గడం,వేగంగా కోలుకోవడం మరియు రోజువారీ కార్యకలాపాలకు త్వరగా తిరిగి చేరుకోవడం,తగిన సందర్భాల్లో ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గడం, క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో మరింత ఖచ్చితత్వం
నేటి ఆధునిక శస్త్రచికిత్స అంటే కేవలం చిన్న కోతలకే పరిమితం కాదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన సర్జన్ల నైపుణ్యం మరియు రోగి సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ మెరుగైన వైద్య ఫలితాలను సాధించడమే దీని ప్రధాన లక్ష్యం.
యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో అధునాతన లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ శస్త్రచికిత్సా విధానాలను అందుబాటులోకి తీసుకువస్తూ, క్లిష్టమైన జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు ఆధునిక, సురక్షితమైన మరియు సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీరామ్ సురేష్ తదితరుల పాల్గొన్నారు.

మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో అక్రమాల ఆరోపణలు

నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

బెల్లంపల్లి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి మండలం బుదకుర్ద్ గ్రామపంచాయతీలో మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వ్యవహారం కలకలం రేపుతోంది. సరైన దరఖాస్తులు, ఆధారాలు, సంబంధిత రికార్డులు లేకుండానే మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయగా, కంప్యూటర్ ఆపరేటర్‌పైనా చర్యలు తీసుకున్నారు. గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు అధికారులు రికార్డులను పరిశీలించారు. బుదకుర్ద్ గ్రామానికి చెందినవారు కాని, గ్రామంలో మరణించని వ్యక్తుల పేర్లతోనూ ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో పంచాయతీ కార్యదర్శులు సాదుల్లా, శ్రీనివాస్, సాయిరాం, స్నిగ్ధలను సస్పెండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనుపైనా చర్యలు తీసుకున్నారు. పత్రాల జారీలో ప్రధాన సూత్రధారి గా అనుమానిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను ప్రత్యేక దర్యాప్తు చేపట్టనున్నట్లు సమాచారం ఇప్పటివరకు సుమారు 31 మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు సమాచారం ఒక్కో ధ్రువీకరణ పత్రం జారీకి ఎంత మొత్తంలో నగదు వసూలు చేశారు. ఈ పత్రాలను ఏ అవసరాల కోసం వినియోగించారు. అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పత్రాలు ఎలా జారీ అయ్యాయి. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది. అనే విషయాలు పూర్తిస్థాయి విచారణలో వెల్లడికావాల్సి ఉంది.

బీఎంఎస్ నేత మరాఠీ కృష్ణమూర్తికి మెదక్ ఎంపీ ప్రత్యేక శుభాకాంక్షలు

గజ్వేల్, 17 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర): కార్మిక రంగంలో విశేష సేవలందిస్తూ జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన కార్మిక రత్న జాతీయ అవార్డుకు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరాఠీ కృష్ణమూర్తిని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తికి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేసి, జాతీయ స్థాయిలో కార్మిక రత్న పురస్కారం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొంటూ కృష్ణమూర్తికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామం నరసన్నపేటలో

వెలగని వీధిలైట్లు

-పడకేసిన పారిశుధ్యం జాడలేని అభివృద్ధి
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడెం తిరుపతి రెడ్డి



మార్కుక్ నవంబర్ 17,(విజన్ ఆంధ్ర) :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామం మర్కుక్ మండలంలోని నరసన్నపేట గ్రామం కనీస అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడెం తిరుపతి రెడ్డి విమర్శించారు. మంగళవారం నాడు ఆయన గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలపై మాట్లాడారు.గ్రామంలోని 3వ వార్డులో వీధి దీపాలు వెలగక చాలా రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాత్రి వేళల్లో వీధులన్నీ అంధకారంలో మగ్గుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలాగే గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా పడకేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే నాథుడే కరువయ్యాడని పేర్కొన్నారు.దత్తత గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని,ఇకపైన అధికారులు తక్షణమే స్పందించి వీధిలైట్ల మరమ్మతులు చేపట్టాలని,పారిశుధ్య చర్యలు మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న చేయూత పింఛన్లు

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



విజన్ ఆంధ్ర – సిర్గాపూర్, నవంబర్ 17: సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

సిర్గాపూర్ మండలంలో మొత్తం 397 చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. పింఛన్ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. అండాలమ్మ, ఎంఈఓ నాగారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదవ్ రెడ్డి, నారాయణఖేడ్ ఆత్మ కమిటీ అధ్యక్షుడు వినోద్ పాటిల్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గండీడ్, సాలార్‌పేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఆకస్మిక తనిఖీలు



మహబూబ్‌నగర్ : గండీడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గండీడ్, సాలార్‌పేటలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.

ముఖ్యంగా పాఠశాలల్లోని వంటశాలలను సందర్శించి పరిసరాల పరిశుభ్రత, వంట పాత్రల నిర్వహణ, ఆహార పదార్థాల నిల్వ, వంటకు వినియోగిస్తున్న ముడి సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచి, పోషక విలువలపై ప్రధానోపాధ్యాయులు, వంట సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వంటకు వినియోగించాలని, వంటశాలలు, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆహార పదార్థాలను తగిన జాగ్రత్తలతో నిల్వ చేయాలని ఆదేశించారు.

మధ్యాహ్న భోజనం తయారీ నుంచి విద్యార్థులకు వడ్డించే వరకు ప్రతి దశలోనూ పర్యవేక్షణ ఉండాలని, నిర్దిష్ట సమయంలో విద్యార్థులందరికీ శుభ్రమైన, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది ప్రతిరోజూ మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన పాఠశాల వాతావరణం కల్పించేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు.



సంస్థ ప్రగతికి రవి కుమార్ కృషి

మందమర్రి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : కార్పొరేట్ క్వాలిటీ జనరల్ మేనేజర్ రవి కుమార్ సంస్థ ప్రగతికి కృషి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన జిఎం కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఉన్నత అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న రవి కుమార్ కు వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం లలిత్ ప్రసాద్,ఏజిఎం ఎఫ్ అండ్ ప్రసాద్,కేకే ఏజెంట్ ఖాదిర్,శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్,డిజియం ఐఈడి కిరణ్ కుమార్,సేఫ్టీ ఆఫీసర్ మురళి,డిజియం సివిల్ మదీనా భాష,డిజియం సర్వే భూక్యా దేశాయ్,క్వాలిటీ అధికారి ప్రదీప్,సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో ఘనంగా 'ప్రజా దర్బార్'..

అర్జీలు స్వీకరించిన కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఆదిలాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్'కు విశేష స్పందన లభించింది. నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలపై ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు, సీఎంఆర్ఎఫ్, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలపై ప్రజలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కంది శ్రీనివాస రెడ్డి ఎంతో ఓపికగా అందరి సమస్యలను విని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించి, పరిష్కార అప్డేట్స్‌ను వెనువెంటనే తెలుసుకునేలా క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణంతో పాటు బేల, భోరజ్, జైనథ్, మావల, ఆదిలాబాద్ రూరల్, సాత్నాల మండలాల నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిర్వాసితుల ప్యాకేజీలు కేటాయించకపోతే సీఎం సిద్దిపేట సభను అడ్డుకుంటాం

- పెండింగ్‌లో ఉన్న 350 ప్యాకేజీలు, 500 ప్లాట్లను వెంటనే అందించాలని డిమాండ్

- గజ్వేల్ అభివృద్ధికి నిలిచిపోయిన రూ. 180 కోట్లను విడుదల చేయాలి

- నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, 17 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల నిర్వాసితుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముంపు గ్రామాల నిర్వాసితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు 95 శాతం ప్యాకేజీలు, ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 350 ప్యాకేజీలు, 500 ప్లాట్లను వెంటనే కేటాయించి, ఆర్ అండ్ ఆర్ కాలనీల మిగిలిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో ఏటిగడ్డ కిష్టాపూర్ దీక్ష సమయంలో ఎకరానికి రూ. 12 లక్షల పరిహారం మరియు ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. వర్గల్ గ్రామంలో ఉపాధి కోసం చేపట్టిన భూసేకరణ అంశాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ నెల 19న సిద్దిపేటలో జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు ముందే నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిర్వాసితులతో కలిసి సిద్దిపేట సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం గతంలో మంజూరై నిలిచిపోయిన రూ. 180 కోట్లను తిరిగి మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగారావు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, ముంపు గ్రామాల నిర్వాసితులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమక్షంలో మాజీ మంత్రి "కెప్టెన్ సాబ్" జన్మదిన వేడుకలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 17 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్, మాజీ ఏజీపీ కన్నోజు రామకృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయవాదుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నోజు రామకృష్ణ మాట్లాడుతూ దేశ రక్షణకై ఆర్మీలో చేరి దేశానికి సరిహద్దుల్లో 1965లో ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్నారని కెప్టెన్ గా తన సేవలు అందించారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పోలిటుబ్యూరో సభ్యుడిగా పార్టీకి పార్టీ అధినేత కెసిఆర్ కి వెన్నుదన్నుగా అండగా నిలిచారన్నారు. సింగాపూర్ గ్రామ సర్పంచ్ గా, ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా మాజీ ఎంపీగా రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. వారి కుమారుడు వొడితల సతీష్ కుమార్ కూడా హుస్నాబాద్ నియోజకవర్గం రెండుసార్లు శాసనసభ్యులుగా గెలిచి ప్రజలకు సేవలు అందించారని వారి కుటుంబం ఏప్పుడు పేదల కొరకే సేవలు అందించడానికి ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డి. ప్రవీణ్, జాల జ్యోతికుమార్, కే. దేవందర్, ఎం. ఏసుదాస్, జుమ్లా నాయక్, యాల్ల సూర్య ప్రకాష్ రెడ్డి, జి. రఘువీర్,పార్నంది ప్రవీణ్, విశ్వతేజ, ఆంజనేయులు, ఎం.సాయి,తిరుపతి నాయక్,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

చెత్తబుట్టకు చేరిన కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీల' కార్డు..

- బీఆర్ఎస్ నిరసన

- మూడేళ్లు గడిచినా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు: బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్

- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ నాయకుల ఆందోళన



ఆదిలాబాద్ అర్బన్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీల' హామీ కార్డు చివరకు చెత్తబుట్టకే పరిమితమైందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆదేశాల మేరకు ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల కార్డును చెత్తబుట్టలో వేసి బీఆర్ఎస్ నాయకులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, యువ వికాసం, రూ.4,000 ఆసరా పింఛన్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి ప్రధాన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఆరు గ్యారెంటీలను నీరుగార్చారని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్థతతో నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, తెలంగాణ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు రైతాంగానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని అజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాసం నర్సింగ్ రావు, సలీం, విజ్జగిరి నారాయణ, యూనిస్ అక్బాని, చందాల రాజన్న, సాజిదొద్దీన్, సేవ్వా జగదీష్, అప్పామ్ గంగయ్య, అడప తిరుపతి, దయానంద్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ముగిసిన నారాయణ హైస్కూల్ ఎన్‌పీఎల్ క్రీడా ఉత్సవాలు

భైంసా :నవంబర్ 17:విజన్ ఆంధ్ర.: భైంసా: పట్టణంలోని నారాయణ హైస్కూల్‌లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన వార్షిక ఎన్‌పీఎల్ (ఛీూా) క్రీడా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు ఏజీఎం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభు మాట్లాడుతూ విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు ఏటా ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడా ఉత్సవాల్లో భాగంగా పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తో పాటు పలు ఇండోర్ క్రీడా పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కళ్యాణి, వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ హరిత, నవనీత, ఏవో గజ్జరం, పీఈటీ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ భరోసా..

– సిడం జలపతికి చెక్కు అందజేత

బెల్లంపల్లి నవంబర్ 17 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం తాటిగూడ గ్రామానికి చెందిన సిడం జలపతికి సీఎంఆర్ఎఫ్ చెక్కును బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, ఎమ్మెల్యే పీఏ ఇక్బాయి, తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక హక్కుల సాధన కోసం.. చలో ఢిల్లీ!

– డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో పార్లమెంట్ మార్చ్‌ను విజయవంతం చేయాలి.
– కార్మికులకు ఎర్రోళ్ల రవి పిలుపు..



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 17) కార్మికుల హక్కుల సాధన కోసం డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్ (చలో ఢిల్లీ) కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ఎర్రోళ్ల రవి పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లను చట్టబద్ధం చేసి కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలకు రూ.42 వేల కనీస వేతనం, రూ.21 వేల పెన్షన్ నిర్ణయించి అమలు చేయాలని కోరారు.
ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర నాన్ పర్మినెంట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకొచ్చి సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.
అలాగే భూమి, నీరు, అడవులపై గిరిజనులు, ప్రజల హక్కులను పరిరక్షించాలని, ఎస్మా చట్టాన్ని రద్దు చేసి జాతీయ కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు.

కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ పార్లమెంట్ మార్చ్‌లో ప్రతి కార్మికుడు భాగస్వామి కావాలని, డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎర్రోళ్ల రవి కోరారు.

కార్యకర్త కుంటుంబానికి బిఆర్ఎస్ నేతల పరామర్శ

– మృతి పార్టీకి తీరని లోటన్న వంటేరు ప్రతాపరెడ్డి

కుకునూరుపల్లి, నవంబర్ 17,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనబోయిన నర్సింలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప రెడ్డి మాట్లాడుతూ నర్సింలు మృతి గ్రామంలో పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి వంటేరు ప్రతాపరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేయగా, రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ రూ.10 వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిల్ప నర్సింలు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిత్యాల సంతోష్, వార్డు సభ్యులు కళా కరుణాకర్,



లావణ్య, భిక్షపతి, చిరుబోయిన సాయిలు, గట్టు చంద్రం, వంకని రాజు, నాయకులు మైనుద్దీన్, నవాబ్, ముక్కని రాజు, యాదగిరి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మాలల రోస్టర్ పాయింట్ సవరించాలి

– ఉప సంఘం నేతల సమక్షంలో రాష్ట్రమంత్రి పొన్నంకి వినతి పత్రం
– మాల జేఏసీ చైర్మన్ ఆస లక్ష్మణ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 17 :మాల,మాల ఉపకులాలకు రోస్టర్ పాయింట్ వల్ల జరుగుతున్న అన్యాలను సవరించాలని రాష్ట్ర వర్గీకరణ ఉప సంఘం సభ్యులు మంగళవారం రోజున రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సిద్దిపేట జిల్లా మాల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించకుండా ఎస్సీ కులాలను గ్రూపులుగా వర్గీకరణ అశాస్త్రీయంగా జరిగిందన్నారు.గ్రూపులుగా చేసిన పద్ధతిలో ఎంపెరికల్ డేటా అమలు చేయలేదని,ఎంపరికల్ డాటా అమలు చేయకుండా రోస్టర్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడంతో రాష్ట్రంలో ఉన్న గ్రూప్ 3 మాల,మాల ఉపకులాల విద్యార్థి, ఉద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని మంత్రికి తెలిపారు.రోస్టర్ పాయింట్ సవరణ 22 నుంచి పది లోపు ఒక రోస్టర్ పాయింట్ ఇవ్వాలని, దీని ద్వారా విద్యా ,ఉద్యోగ అవకాశాలలో మాల, మాల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అందుకు ప్రభుత్వం రోస్టర్ సవరణ చేసి పదిలోపు ఇవ్వాలని ప్రతి



10 పాయింట్లకు ఒక రోస్టర్ అవకాశం ఇవ్వాలని మంత్రికి అందచేసిన వినతిపత్రంలో తెలిపారు.ఎస్సీ వర్గీకరణ ఉపసంఘం సభ్యులుగా ఉన్న తమరు మాలలు జరుగుతున్న అన్యాయాన్ని చర్చించి మా మాలలకు సమచిత స్థానాన్ని ఇవ్వాలని మాల జేఏసీ జిల్లా చైర్మన్ ఆస లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ సభ్యులు ఆస బాబు,పార్థసారథి, భిక్షపతి,పల్లెటూరు ప్రసాద్,పాల శంకర్ , రామక్రిష్ణ,వత్రి యాదగిరి, నర్సింగరావు,వెన్నరాజు , అరె కిషోర్,దండ్రు సుమన్, సుంకే రమేష్, జాల శ్రీనివాస్, ద్యాగల సతీష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌కు జిల్లాలోనే అత్యధికంగా చేయూత పింఛన్లు

- 5 వేల మందికి పింఛన్లు మంజూరు.. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ముధోల్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లాలోనే అత్యధికంగా ముధోల్ నియోజకవర్గానికి చేయూత పింఛన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ మండల కేంద్రంలోని డీలక్స్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లుగా పింఛన్లు అందక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం, అధికారుల సహకారంతో ముధోల్ నియోజకవర్గంలో సుమారు 5 వేల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు పింఛన్లు అందించడం స్వాగతించదగిన విషయమన్నారు.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు నెలకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4 వేల చొప్పున పింఛన్లు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు.
అలాగే ముధోల్ మండల కేంద్రంలో రూ.5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.4 కోట్లతో కస్తూరిబా పాఠశాల భవనం, రూ.200 కోట్లతో



ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ప్రతి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాల్సి ఉండగా, ఈ విడతలో 1,000 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని పేర్కొన్నారు. త్వరలోనే మరికొత్త లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ. ఎంపీడీవో. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో జరగనున్న రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

- హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్



విజన్ ఆంధ్ర హత్నూర :19 11 2026 గురువారం సాయంత్రం ఐదు గంటలకు సిద్దిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్య అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కీలక సందేశాన్ని అందించనున్నారని హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ అన్నారు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి నాయకత్వంలో ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యువజన నాయకులు మైనార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ ఎన్ ఎస్ యు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు

లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు ప్రమాదం

బైక్ పై వెళ్తున్న ఇద్దరికి గాయాలు



జన్నారం, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అతి వేగంతో లారీ నడిపి రెండు ద్విచక్రవాహనాలను ఢీకొట్టిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయం త్రం సుమారు 6 గంటల ప్రాంతంలో జన్నారం వైపు నుండి లక్షెట్టిపేట వైపు ఇసుక లోడ్‌తో వెళ్తున్న టీ ఎస్ 02ఖబీ 9979 అను నెంబర్ గల లారీని డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ సింగరై పేట రైస్ మిల్ సమీపంలో నుండి బైక్‌పై వెళ్తున్న దండేపల్లి మండలానికి చెందిన పోశం, గడ్డం భీమ య్యాలు అనేఇద్దరు వ్యక్తులు బైక్ కు ఢీకొనడంతో వారిద్దరూ బైక్‌తో సహా రోడ్డుపై పడిపోయారు. అంతేకాకుండా లారీ అంతటితో ఆగకుండా ముందుకు వెళ్ళి రోడ్డు పక్కన ఆగి ఉన్న మరొక బైక్ ను ఢీకొట్టి బైక్ ను సైతం కొంత దూరం ఈడ్చుకెళ్లి రో డ్డు పక్కన వున్న చెట్టును ఢీకొట్టి లారీ ఆగిపోయింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఇద్దరికి గాయాలు కావడంతో వారిని వెంటనే పోలీసులు 108 అంబు లెన్స్ ద్వారా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తర లించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థుల అభ్యున్నతికి ప్రజా ట్రస్ట్ చేయూత

ఎల్వి ప్రభుత్వ పాఠశాలలో ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

తానూర్ :నవంబర్ 17:విజన్ ఆంధ్ర : గ్రామీణ ప్రాంత విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఎల్వి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ భోస్లే మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు విద్యా పరంగా అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని, వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహం లభిస్తుందని



తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ట్రస్ట్ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు.

నేను నక్సల్స్ బాధితుడిని 33 ఏళ్లుగా నరక యాతన అనుభవిస్తున్నా



- నక్సల్స్ తూటాలు ఇంకా నాలోనే ఉన్నాయి
- నా బిడ్డకు సర్కారు ఉద్యోగం, మందులు ఇప్పించండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి వినతి

హుఖ్నాఖాద్ విజన్ ఆంవ్రదీ ుజుంబుర్ 17 ని ఖాశ్.ాఖు ఈర్పంచ్ గా ఉన్నుఖీర్డో దీళలీఱు ఇన్ ధీర్మ్ గా పనిచఱుాఖిుక్ష ఈజుూచాాం ఇచ్చోడిని. ఇది గజునించి ుక్ష ుుు్న పట్టుకుని చతులు కఖ్టీఃణి చ్వితహింఁఁలు పెట్టాఁు. నాపై కాల్పులు జరిదాఁు. నా ుడుజుఖు విరిగింది. ుడుజుఖు ుుండి క్చంద కాళ్ల జుఁకు ఈపుఁత క్దోపుఖు ుఁక జీూతఖు చీఖుఖీవిఱుఖిన్నా. గత 33 ఏళ్లుగా చాజ్దు;క బతుకుతున్నా చీంటూ ఱిద్దిపేట జ్లూ చీక్కున్నుపేట జుండలంుుందాఁం వ్గాజుూనిక్చ చ్పందిఖు జుూజీ ఈర్పంచ్ ాాఁఖు హెడ్డి కేంవ్ద హోంశ్ధఖ ఈపజీ జుంవ్రతి బండి ఈంజజీ కుజుూర్ జుద్ద తుగోడు ్పెళ్లఖోఱుకున్నాడు. ఈ ఈందర్భంగా ఖాదీతుడు ాాఁఖు హెడ్డి ఖీఁ్యఖు ్పంట పెట్టుకుని ఆట్దో జుంగళ్వాఁం ఉదజీం కరీంుగర్ వీంపీ కార్యాలజీూనిక్చ జుచ్చిఖు ాాఁఖు హెడ్డి ాాజుడంతో ఆటో ుుండి దిగ్గ;ని జ్టిత్డో ఉండటాన్ని గజునించిఖు కేంవ్ద జుంవ్రతి ఈవ్వజీంగా తఖు కార్యాలజీంద్గోపలి ుుండి తాఁ బజీటకు జుచ్చి ఆట్దోుుు్న ాాఁఖు హెడ్డిని కలిశ్ధఁు. ఈ ఈందర్భంగా ాాఁఖు హెడ్డి విఖుతి ప్వతం చీందజ;శ్ధఁు. 33 ఏళ్ల ్వక్చతం ుక్ష జరిపిఖు కాల్పులు, పెట్టాఖు చ్వితహింఁల జుల్ల పూరిఖిగా విక్దాంగుడిన్ని జుంచానికే పరిమితజుజీ్యాుని ్దీళజీఁు. ఆనాడు ుక్ష జరిపిఖు కాల్పుల జుఁలంగా ఇప్పట్చుకీ ఖ్లైట్ తర్దోఁ ఉందని, జుల జుర్వాతాలు కూడా విఱర్జించ్ద;ని దుష్టిత్డో ఉన్నాుని త్దఖు జ్యకఖిం చశ్ధఁు. జీవితాంతం జుందులతోఁ గడదాలని డాక్టర్లు త్ధ్చాఁని, చీఖుత్ తఖు కుంటుఖ పరిణ్షితి దాఁఱంగా ఉందని్దీళజీఁు. ఈ విజీూన్ని్వపభుత్వం ్వదుష్టిక్చ =ఱుకెళ్లి వీంవీట్టి, బీఈడ్ చఖిఖు తఖు కుజుూాఖికు ్వపభుత్వ ఉద్యోగమిప్పించడంతో దాటు తాఖు బతిక్చంత కాలం జుందులు ఇప్పించాలని కోాఁు. ఖాఖుకూలంగా ఈపందించిఖు కేంవ్ద జుంవ్రతి బండి ఈంజజీ తప్పకుండా ాాస ్వపభుత్వం ్వదుష్టిక్చ =ఱుకెళ్లి న్యాజీం చఖాఖుని పమీ ఇచ్చాఁు.

చౌటకూర్ ఎంపీపీ పాఠశాలలో అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మించాలి

- పాఠశాల సమస్యల పరిష్కారం కోరుతూ మండల అభివృద్ధి అధికారికి విద్యార్థుల వినతిపత్రం

చౌటకూర్ నవంబర్ 17 (విజన్ ఆంధ్ర):– సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక (ఎంపీపీ) పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పాఠశాల విద్యార్థులు మండల అభివృద్ధి అధికారి ఎంపీఓ రాజ్ కుమార్ గౌడ్ కి వినతిపత్రం అందజేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు పాఠశాల స్థాయి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఇబ్బందులను వివరిస్తూ ఈ విజ్ఞప్తి చేశారు.

తరగతి గదుల కొరతతో అవస్థలు



ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. తమ పాఠశాలలో ప్రస్తుతం కేవలం రెండు తరగతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా గదులు లేకపోవడంతో అందరూ ఇరుకుగా కూర్చొని చదువుకోవాల్సి వస్తోందని, దీనివల్ల విద్యాభ్యాసానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాల ఆవరణలో మరో రెండు అదనపు తరగతి గదులను నిర్మించాలని కోరారు.

ఎండలోనే మధ్యాహ్న భోజనం పాఠశాలలో ప్రత్యేకంగా భోజనశాల (డైనింగ్ హాల్) లేకపోవడంతో విద్యార్థులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో సరైన నీడ లేక బయట ఎర్రటి ఎండలోనే కూర్చొని భోజనం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ, వర్షం వంటి ప్రతికూల వాతావరణంలో విద్యార్థులు అవస్థలు పడకుండా ఉండేందుకు పాఠశాలలో ప్రత్యేకంగా భోజనశాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రహరీ గోడకు మరమ్మతులు చేపట్టాలి

అదేవిధంగా పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ గోడ దెబ్బతిని ఉండటంతో భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల ఆవరణలోకి పశువులు, బయటి వ్యక్తులు రాకుండా నిలువరించేందుకు మరియు విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు దెబ్బతిన్న ప్రహరీ గోడకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పాఠశాలలో రెండు అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణంతో పాటు ప్రహరీ గోడ మరమ్మతు పనులను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని విద్యార్థులు కోరారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి : విజిత్ వర్మ



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 18: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్ల చెరువు ప్రాంతంలో మంగళవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకులు విజిత్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లాడుతూ పట్టభద్రులందరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలు చట్టసభల్లో ప్రతిబింబించాలంటే ఓటరు నమోదు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్, బాలు యాదవ్, శ్రీనివాస్, శ్రీవచన్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

- చదువుతో పాటు పోటీ పరీక్షల్లోనూ రాణించాలి

-ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ

ఎల్కతుర్తి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మండల అధ్యక్షుడు గొల్లమందల చరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తడుగుల విజయ్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా సాధించుకున్న హక్కులు, అవకాశాలను ప్రతి మాదిగ విద్యార్థి అందిపుచ్చుకోవాలని సూచించారు. వర్గీకరణ ఫలాలు కేవలం రిజర్వేషన్లకే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగ విద్యార్థుల అభ్యున్నతికి బాటలు వేయాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని మాదిగ విద్యార్థులకు విద్యపై అవగాహన కల్పించి, ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రతి గ్రామంలో విద్యార్థులను సంఘటితం చేసి నూతన ఎంఎస్ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్‌ను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలను దాటి జాతీయ స్థాయి వరకు పటిష్టమైన కమిటీల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ ఎంఎస్ఎఫ్‌ను బలమైన విద్యార్థి ఉద్యమ శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 26వ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ఎల్కతుర్తి మండలంలోని విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి చిలుమల వినోద్ మాదిగ, మండల సీనియర్ నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, బొంకూరి వంశీ మాదిగ, ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమీండ్ల ప్రవీణ్ మాదిగ, గోపాల్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమీండ్ల నరేష్ మాదిగ, కొత్తులనడుమ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల అనిల్ మాదిగ, చింతలపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్లకొండ బాలస్వామి మాదిగ, అడ్డూరి సుధాకర్ మాదిగ, దామెర ఎమ్మార్పీఎస్ నాయకుడు కృష్ణంరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- -నెల్లుట్ల గ్రామంలో 136 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లమంజూరు .

- లింగాల ఘనపూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని

నెల్లుట్ల గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో 136 మంది అర్హులైన లబ్దిదారులకు నూతన పింఛన్లను మంజూరు చేసిన పత్రాలను సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనితెలిపారు. సమాజంలో ఆర్థికంగా వర్గాలకు, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధాప్యంలో ఉన్నవారికి, జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక భరోసా అని అన్నారు. ప్రతి నెలా అందే పింఛన్ ద్వారా లబ్దిదారులు తమనిత్యావసర, అవసరాలను తీర్చుకోవడంతో పాటు గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. నెల్లుట్ల ఒకేసారి 136 మంది అర్హులైన లబ్దిదారులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమైన




విషయమని సర్పంచ్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు, అందించేందుకునిరంతరంకృషి, చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించివారినమస్యల పరిష్కారానికి, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినహామీలను, ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, పేదలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులు సర్పంచ్ నర్సింగ రామకృష్ణకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.వీణూ శివశంకర్ రెడ్డి తమకు పింఛన్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఆర్థికంగా తమకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తంచేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, నూతన పింఛన్ల లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తమకు పింఛన్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఆర్థికంగా ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని హర్షం తమకు వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ వార్డ్ మెంబర్స్,స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు, కాంగ్రెస్ పార్టీ జిల్ల, మండల,గ్రామ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, నూతన పింఛన్ల లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందిన ధృవిత్ కు ఎమ్మెల్యే అభినందనలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 18: వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ కు చెందిన 6 ఏళ్ల బాలుడు ధ్రువిత్ మీనన్ ఎనిమిదో తరగతి ఫిజిక్స్ ఎలిమెంట్స్‌ను ఒక్క నిమిషంలో ఆపకుండా చెప్పి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే అరేకెపూడి గాంధీ ధ్రువిత్ ను శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి తో పాటుగా బాలుడి తల్లిదండ్రులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సంస్థ ప్రగతికి రవి కుమార్ కృషి



మందమర్రి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : కార్పొరేట్ క్వాలిటీ జనరల్ మేనేజర్ రవి కుమార్ సంస్థ ప్రగతికి కృషి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన జిఎం కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఉన్నత అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న రవి కుమార్ కు వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం లలిత్ ప్రసాద్,ఏజిఎం ఎఫ్ అండ్ ప్రసాద్,కేకే ఏజెంట్ ఖాదిర్,శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్,డిజియం ఐఈడి కిరణ్ కుమార్,సేఫ్టీ ఆఫీసర్ మురళి,డిజియం సివిల్ మదీనా భాష,డిజియం సర్వే భూక్యా దేశాయ్,క్వాలిటీ అధికారి ప్రదీప్,సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ లో విదేశీ నేత రాజకీయ వ్యాఖ్యలు

- చర్యలు తీసుకోవాలని ఏసీపీకి బీజేపీ ఫిర్యాదు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 17 : హైదరాబాద్ లో జరిగిన భారత్ సమ్మిట్ లో విదేశీ సంస్థ ప్రతినిధి,పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్ (గ్రూపు) సెక్రెటరీ జనరల్ జియాకోమో ఫిలిబెక్ చేసిన రాజకీయ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ సిద్దిపేట ఏసీపీకి ఫిర్యాదు చేశారు.సోమవారం సిద్దిపేటలోని ఏసీపీ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనవంబర్ 13,14 తేదీల్లో హైదరాబాద్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన భారత్ సమ్మిట్ లో ఇటలీకి చెందిన జియాకోమో ఫిలిబెక్... ఓట్ చోర్..గద్దె చోడ్ అంటూ ప్రధానిని ఉద్దేశించి నినాదాలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేశామన్నారు..భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ, రాహుల్ గాంధీకి మద్దతుగా మాట్లాడటం పట్ల మండిపడ్డారు.ఒక విదేశీ పౌరుడు,అదీ కాన్ఫరెన్స్ వీసాపై వచ్చిన వ్యక్తి,భారతదేశ అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం వీసా నిబంధనల ఉల్లంఘన అని,ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్ - 2025 ప్రకారం నేరమని బైరి శంకర్ పేర్కొన్నారు.ఇది భారత్ సమ్మిట్ కాదు,యాంటీ భారత్ సమ్మిట్.విదేశీ శక్తులను పిలిచి దేశాన్ని,ప్రధానిని అవమానించడం కాంగ్రెస్ కు అలవాటైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ నవ్వుతూ ఆవ్యాఖ్యలను ఆస్వాదించడం సిగ్గుచేటన్నారు.ఒక విదేశీ రాజకీయ ప్రతినిధికి భారత చట్టాలను ఉల్లంఘించే స్వేచ్ఛ లేదని,ఫిలిబెక్ పై,అతనికి వేదిక కల్పించిన నిర్వాహకులపై కేసు నమోదు చేసి,వీసా రద్దు చేసిచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే అంశంపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు నేతృత్వంలోని బృందం ఇప్పటికే హైదరాబాద్ లో డీజీపీ సీవీ ఆనంద్ కు ఫిర్యాదు చేసింది.అందులో భాగంగానే జిల్లా స్థాయిలో కూడా ఏసీపీకి ఫిర్యాదు చేసినట్లు బైరి శంకరెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బానంగారి వెంకట్,కాసని గొట్టు సంతోష్

ప్రదనకార్యదర్శులు కెమ్మసారం సంతోష్ బి.సునీల్,గుండ్లజనార్దన్, శ్రీను,వేణు,చెందిన త్యనారాయణ, అరిగే యాదగిరి,కృష్ణ,మహేందర్,సంతోష్గణేష్,రాజిరెడ్డి,ప్రశాంత్ ,కార్తిక్,

చౌటకూర్ నూతన తహసీల్దార్ విజయలక్ష్మికి ఘన సన్మానం

చౌటకూర్ మండల ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మిని గ్రామ సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



చౌటకూర్ నవంబర్ 17 (విజన్ ఆంధ్ర):- మండలానికి నూతన ఎమ్మార్వోగా నియమితులైన విజయలక్ష్మిని చౌటకూర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వో విజయలక్ష్మికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలో రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామా గౌడ్, ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు గోరేమియా, జైపాల్ రెడ్డి, కొజ్జ లక్ష్మయ్య, బేకరీ ఏలియా, గంగారం, బాలు, అభిలాష్, మల్లేశం, డప్పు అశోక్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- సభకు భారీగా తరలిరానున్న ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు..

- సభ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట: జిల్లా ప్రతినిధి నవంబర్ 17 విజన్ ఆంధ్ర : ఈ నెల 19వ తేదీన సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొననున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో సభ ప్రాంగణాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

సిద్దిపేట బైపాస్ రోడ్డులోని నాగదేవత ఆలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్ల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్, బారికేడింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు, జన సమీకరణ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక నిర్మాణంతో పాటు ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ నెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేశంలోనే తొలిసారిగా, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్నిప్రారంభించనున్నారు. అదే రోజున మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో ప్రజల కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సభా వేదిక నుంచిప్రసంగించనున్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు సిద్దిపేటతో పాటు గజ్వేల్, దుబ్బాక, జనగామ, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరానున్నారు.

సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇప్పటికే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాయి. నిర్మాణాత్మకమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ఈ బహిరంగ సభను ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లిహన్మంతరావు, పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఛలో ఢిల్లీ – కర్మ చారి ఆగ్రోస్ ర్యాలీ గోడ పత్రిక విడుదల

ఇబ్రహీంపట్నం, నవంబర్ 17: (విజన్ ఆంధ్ర) : ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశంలోని ఉద్యోగుల సమస్యలు సీపీఎస్ రద్దు పైన ఈనెల 12న డిల్లీ రామ్ లీలా మైదానంలో చేపట్టబోయే చలో ఢిల్లీ – కర్మ చారి ఆగ్రోస్ ర్యాలీ కార్యక్రమ గోడ పత్రికను టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మంగళవారం విడుదల చేశారు. ర్యాలీకి ఉద్యోగులంతా భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రంగారెడ్డి జిల్లా ట్రెజరర్ ఆనంద్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు (మహిళా) వాణి , జిల్లా ఉపాధ్యక్షులు సీనయ్య, రాజేంద్రనగర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ధార రాములు – సురేష్, ఆమనగల్ యూనిట్ అధ్యక్షులు కొండాపురం శేఖర్, అర్బన్ యూనిట్ సెక్రటరీ తేజ, శమంత, అన్వేష్, గౌస్, మొయిజుద్దీన్, హయత్ నగర్ సెక్రటరీ నగేష్, ఆంజనేయులు, జీవనందం, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన తప్పనిసరి

- షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి
- సైబర్ నేరాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన



మంచిర్యాల క్రైం: మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి సూచించారు. మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక ఆల్ఫోర్స్ హై స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్నారుల భద్రత, రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 'గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్' తదితర కీలక అంశాలపై ఆమె విస్తృతంగా అవగాహన కల్పించారు.

?మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల విషయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ ఉషారాణి పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వినియోగంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య ఉన్న తేడాలను చిన్నారులకు వివరించిన ఆమె.. ఎవరైనా అసౌకర్యంగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే ఆ విషయాన్ని తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సమయంలో షీ టీమ్‌లను సంప్రదించి పోలీసుల సహాయం పొందాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, ఆల్ఫోర్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నేడు మండల స్థాయి సమావేశం

షాబాద్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నేడు ఉదయం 11 గంటలకు షాబాద్ ఎంపీపీ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి మండల పర్యవేక్షణ అధికారులు, గ్రామపంచాయతీ శిబిరాల ఇన్‌చార్జి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులు హాజరుకానున్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, సంబంధిత కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నారు. కావున మండలంలోని సర్పంచులందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు సూచించారు.

జిల్లాలో జోరుగా అక్రమ మట్టి దందా!

- యథేచ్ఛగా తవ్వకాలు.. టిప్పర్లు, జేసీబీలతో తరలింపు
- అధికారుల పర్యవేక్షణ ఏది? అక్రమార్కులపై చర్యలు ఎప్పుడు?

సిద్దిపేట జిల్లా బ్యూరో చీఫ్ (విజన్ ఆంధ్ర నవంబర్ 17 సిద్దిపేట జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా మట్టిని తవ్వి జేసీబీలు, ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై గతంలోనూ పలు కథనాలు వెలువడినా అక్రమ దందాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు ఉన్నాయి.

మట్టి తవ్వకాల కారణంగా గుట్టలు కనుమరుగవుతున్నాయని, ప్రభుత్వ భూములు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలుఓ వస్తున్నాయి.

అధికారులకు కనిపించడం లేదా?

అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలపై రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న వాహనాలను ఎందుకు తనిఖీ చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి!

అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా మట్టి తవ్వుతున్న వారిపై కేసులు నమోదు చేసి, జేసీబీలు, టిప్పర్లు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మట్టి



దందాకు అడ్డుకట్ట పడుతుందా? లేక అధికారుల పర్యవేక్షణ కాగితాలకే పరిమితం అవుతుందా? అనేది వేచి చూడాలి. పకృతి సంపదను కొల్లగొట్టి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో దొంగ చాటుగా చర్యలు మాత్రం తూతూ మంత్రంగా ఉన్నాయని చెప్పుకోవచ్చు కొన్ని మండలాలలో చూస్తే అధికారులు చెప్పిన గాని పట్టించుకోని సందర్భాలు కోకొల్లలు జిల్లా అంతట కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఏదేచ్ఛంగా మట్టిని సేకరిస్తున్నారు. కొన్ని మండల కేంద్రాలలో గుట్టలు గుట్టలుగా ఖాళీ అవుతున్న పట్టించుకున్న నాధుడే లేడు. ఫిర్యాదు చేసినప్పుడే తూతూ మంత్రంగా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నవి. మామూళ్ల మత్తులో దందాలు ఏదేక్షంగా కొనసాగుతున్న అని చెప్పుకోవచ్చు. వారిపై కఠినమైన చర్యలు అమలు అమలు కాకపోవడమే దీనికి అంతటికి కారణం. నామమాత్రంగా చర్యలు తీసుకుంటూ ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి పేర్లు కొంతమంది అధికారులు తెలుపడంతో విలేకరులపై పైన గాని గ్రామంలో ఇన్ఫార్మర్ పైన గాని వాళ్లు ఒక పథకం ప్రకారం దాడులు చేస్తున్నారు మా వ్యాపారానికి అడ్డు వస్తారన్న భయంతో వారిని భయభ్రాంతులకు గురి చేసిన ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది మండల కేంద్రంలో ఉన్న విలేకరులను సైతం కొట్టిన సందర్భాలు ఉన్నవి. ఇకనుండి అయినా ప్రభుత్వం మట్టి మాఫియాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు ఉమ్మడి మెదక్ జిల్లా లో గల సదాశివపేట ప్రాంతాలలో అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించారు లింగంపల్లి కొత్తూరు బుదేరా వికారాబాద్ కొండాపూర్ సదాశివ్పేట్ కోకాపేట్ నుంచి ప్రకృతి సహజ సంపదను అక్రమంగా తవ్వి తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నాలు ఏమాత్రం సహించబోమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు మట్టి మాఫియాకు హెచ్చరిక ఒక్కటే ప్రకృతి సంపద ఎవరి సొంత ఆస్తి కాదు ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలను రవాణా చేస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అక్రమటి రవాణాకు సహకరించే వారు ఎవరైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు నిగా నిరంతరం కొనసాగడంతో పాటు మైనింగ్ రెవెన్యూ శాఖలు సహకారం సమన్వయంతో పని చేస్తే తవ్వకాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి వేయడానికి వీలుంటుందని పకృతి సంపదలో పరిరక్షణలో అధికారులు వెనక్కి తగ్గకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు



632 మంది కి చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

చిన్న శంకరం పేట (విజన్ ఆంధ్ర)17:మండల రాధా శ్యామ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేయూత కొత్త పెన్షన్లు దార్ల ఎంపిక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని లబ్ధిదారులకు కొత్త పెన్షన్ పత్రాలను అందించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన నిరుపేద కుటుంబాలకు చేయూత పెన్షన్ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం జరిగింది ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వ కృషి చేస్తుందని గ్రామీణ ప్రాంతంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రజల అభివృద్ధికి తోడ్పడు అందిస్తుందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మాలతి ఎంపీడీవో దామోదర్ ఎస్సై శివానందం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి శ్రీమాన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) రోడ్లపై ఆటోలు నడిపే ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్ సూచించారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్లో మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్ అధ్యక్షతన ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హనన్ మాట్లాడుతూ,ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు.ఆటోలను ఇష్టారాజ్యంగా రోడ్లపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని, ట్రాఫిక్ పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే ఆటోలను నిలిపి ఉంచాలని సూచించారు. ప్రతి ఆటో డ్రైవర్ వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో పాటు చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ మంచిర్యాల సూర్యతేజ,మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, సేఫ్ జర్నీ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ చిల్వేరు శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ మండలానికి 683 నూతన చేయూత పింఛన్లు మంజూరు!

- అర్హులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా!

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి.



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 17) మండలానికి 683 నూతన చేయూత పింఛన్లు మంజూరు కావడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నూతన పింఛన్ల మంజూరుతో అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థికంగా అండ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఈ పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. పేద ప్రజల అవసరాలను గుర్తించి, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డివెల్లడించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కొత్తగా చేయూత పింఛన్ల మంజూరు

- మంచిర్యాల జిల్లాలో 10 వేల 529 కొత్త పింఛన్లు

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌విఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ సతీష్, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, అధికారులతో కలిసి క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు ప్రస్తుతం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షల మందికి కొత్తగా పింఛన్ కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.

మంచిర్యాల జిల్లాలో నవంబర్ నెలకు సంబంధించి మొత్తం 10 వేల 529 కొత్త చేయూత పింఛన్లు మంజూరయ్యాయని, వీటి ద్వారా నెలకు 2 కోట్ల 53 లక్షల 42 వేల 464 లబ్ధిదారులకు పంపిణీ కానున్నాయని తెలిపారు. ఇందులో దివ్యాంగులకు 2 వేల 58, వితంతువులకు 6 వేల 532, చేనేత కార్మికులకు 22, గీత కార్మికులకు 325, ఒంటరి మహిళలకు 1 వేయి 592 పింఛన్లు మంజూరయ్యాయని, క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన 1 వేయి 40 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల పింఛన్ల మంజూరులో



ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకొని అర్హులకు పింఛన్లు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

చెన్నూర్ నియోజకవర్గంలో గత సంవత్సరం సుమారు 3 వేల 500 ఇళ్లు మంజూరు చేయగా మొత్తం 5 వేల 500 ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 1 వేయి 800 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి సందర్భంగా 2 లక్షల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు, రాబోయే 3 సంవత్సరాలలో మరో 2 లక్షల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అర్హులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించడం జరుగుతుందని,హౌహౌఅత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్.ఓ.సి. ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సుమారు 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ కు 30 కోట్ల రూపాయలు, క్యాతన్‌పల్లికి 40 కోట్ల రూపాయలు, మందమర్రికి 30 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి సుమారు 80 కోట్ల రూపాయలు, ఆర్ ఁ బి రహదారుల అభివృద్ధికి 60 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో 600 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి 60 లక్షల రూపాయలు, పాఠశాల రూఫ్ నిర్మాణానికి డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా 30 లక్షల రూపాయలు కేటాయించి పనులు పూర్తి చేయడం జరిగిందని, మందమర్రిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు కేటాయించామని, సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో వసతి సౌకర్యాలతో కూడిన విద్యానంస్థ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. . యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా యోజన ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులకు 5 లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పట్టణ ప్రాంతాలలో నేరుగా వివరాల నమోదు, గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు కూడా పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భోజనశాలను వినియోగంలోకి తేవాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన భోజనశాలను త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. భోజనశాల నిర్మాణం పనులు పూర్తి అయినందున వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని పేర్కొన్నారు.

వంటేరు ప్రతాప్ రెడ్డికి కవితను విమర్శించే నైతిక అర్హత లేదు

- కొట్టాల యాదగిరి ముదిరాజ్

గజ్వేల్, 17 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ వంటేరు ప్రతాప్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. పార్టీలు మారే వంటేరు ప్రతాప్ రెడ్డి తమ పార్టీ చీఫ్ కవితను విమర్శించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ.. గతంలో బోరు బండి నడిపించుకునే ప్రతాప్ రెడ్డి నేడు వందల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సంజీవరావు హయాంలో ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని, అక్రమ భూ రిజిస్ట్రేషన్ల కేసులో ఆయన కుటుంబ సభ్యులు జైలుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవని ప్రతాప్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారీ కోట్లు కూడబెట్టారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు అక్రమాలను కవిత బహిర్గతం చేస్తే ప్రతాప్ రెడ్డి ఎందుకు స్పందిస్తున్నారని యాదగిరి ముదిరాజ్ నిలదీశారు. మరోసారి కవితపై విమర్శలు చేస్తే ఊరుకోబోమని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆయన అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, నేతలు కూరాకుల శ్రీకాంత్, లింగని రాజు, పాష, లక్ష్మణ్, మిస్బా తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించిన ఆదివాసీ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ యు జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్

గాదిగూడ, నవంబర్ 17(విజన్ ఆంధ్ర)జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించిన ఆదివాసీ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్ యు) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతోష్ గారు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, ఆదివాసీ హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, యువత భవిష్యత్తు, సామాజిక చైతన్యం, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు మరియు అస్తిత్వ పరిరక్షణ వంటి అంశాలపై తన గళాన్ని వినిపించడం జరిగింది.ఆదివాసీ సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, ప్రతి ఆదివాసీ బిడ్డకు నాణ్యమైన విద్య అందాలని, యువత ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.మన పూర్వీకులు అందించిన సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, భాష మరియు ప్రకృతితో ముడిపడిన మన జీవన విధానాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, ఆదివాసీ సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వివిధ రాష్ట్ర



నుండి వచ్చిన ఆదివాసీ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు,యువతతో కలిసి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషమైన విషయం. ఇలాంటి వేదికలు ఆదివాసీ సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు,మన హక్కులు,భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పనిచేయడానికి గొప్ప ప్రేరణనిస్తాయని,అన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట కొలం ఆదివాసీ నాయకుడు సీడాం బాపూరావు,గేడం అమృతరావు సర్పంచ్,గేడాం శ్రీధర్,మెస్రం సంతోష్,కోట్నాక్ శ్రీరామ్,తొడసం దాత్తు, తదితరులు పాల్గొన్నారు.

జీడికల్‌లో నూతన చేయూత పింఛన్ మంజూరు ఉత్తర్వుల పంపిణీ...

- అర్హులందరికీ పింఛన్ అందజేస్తామని సర్పంచ్ మమత సంపత్ యాదవ్ హామీ

లింగాల గణపురం నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని జీడికల్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొండబోయిన మమత సంపత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లింగాల ఘనపూర్ ఎంపీవో సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత సంపత్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ అందించే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ నెల 19వ తేదీన పింఛన్ నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. ఇంకా పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేయని వారు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో



దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ , పంచాయతీ కార్యదర్శి రాంబాబు , వార్డు సభ్యులు శాపురం ఎల్లమ్మ , మూల వెంకట్ రెడ్డి , శాపురం నర్సింగారావు , గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సింగరేణి కాలరీస్ లిమిటెడ్ జీఎం ఎ. రాజేశ్వర్ రెడ్డి

భూపాలపల్లి నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ – సింగరేణి కాలరీస్ జిల్లా అసోసియేషన్, భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల పయోనీరింగ్ అండ్ క్యాంప్ క్రాఫ్ట్ ట్రైనింగ్ క్యాంప్ భూపాలపల్లిలోని సుభాష్ కాలనీలో ఉన్న స్కౌట్ డెన్‌లో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారు విచ్చేసి స్కౌట్ జెండాను ఆవిష్కరించి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు
ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. స్కౌటింగ్ అనేది కేవలం శిక్షణ కార్యక్రమం మాత్రమే కాదని, జీవితంలో ఎదురయ్యే ప్రతి పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దే గొప్ప వేదిక అని పేర్కొన్నారు.విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. ఈ మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి కుటుంబ సభ్యుల పిల్లల విద్యా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. “స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ప్రతిభ కనబరిచి, సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని, దేశంలోనే అత్యున్నతమైన స్కౌట్స్ అండ్ గైడ్స్ పురస్కారాలను గౌరవ రాష్ట్రపతి గారి చేతుల మీదుగా అందుకునే స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ పట్టుదలతో శిక్షణ పొంది తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ శిబిరం నవంబర్ 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఇందులో సుమారు 100 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొంటూ పయోనీరింగ్ నైపుణ్యాలు, క్యాంప్ క్రాఫ్ట్, తాళ్లతో వివిధ నిర్మాణాల ఏర్పాటు, టెంట్ నిర్మాణం, ప్రథమ చికిత్స తదితర అంశాల్లో శిక్షణ పొందనున్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ, ఏఎస్ఓని లుసాయిని రంజన్, సుధాకర్,లీడర్ ఆఫ్ ధ కోర్స్ శక్తికుమార్,శ్రీనివాస రావు,స్వామి ,రాజమౌళి,రమేశ్,సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





సార్ సర్వే పారితోషికం చెల్లించాలి

ముధోల్ తాసిల్దార్ కు వినతి పత్రం అందచేత

ముధోల్ :నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : ఎస్ఐఆర్ సర్వే విధులు నిర్వహించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) రావాల్సిన పారితోషికాన్ని వెంటనే చెల్లించాలని కోరుతూ ముధోల్ మండల బీఎల్ఓలు మంగళవారం తహసీల్దార్కు వినతివత్రం సమర్పించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని బీఎల్ఓలందరూ ఎస్ఐఆర్ సర్వే విధులను బాధ్యతగా పూర్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు తమకు పారితోషికం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర జిల్లాల్లో సర్వే విధులు నిర్వహించిన బీఎల్ఓలకు ఇప్పటికే పారితోషికం చెల్లించగా, ముధోల్ మండల అధికారులకు మాత్రం ఇంకా చెల్లింపులు జరగలేదని తెలిపారు. విధులు పూర్తి చేసిన తమకు రావాల్సిన పారితోషికాన్ని వెంటనే విడుదల చేసి, బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

నగర బహిష్కరణ నోటీస్ అందజేత

రామకృష్ణాపూర్, నవంబర్ 16 (విజన్ ఆంధ్ర) : ప్రజాశాంతి భద్రతకు విఘాతం కలిగిస్తూ,వరుస నేరాలకు పాల్పడిన బొల్లం ఆంజనేయులు అలియాస్ అంజికి నగర బహిష్కరణ నోటీస్ అందించినట్లు పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ సీపీ అంబర్ కిషోర్ ఝా నగర బహిష్కరణ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం నోటీస్ అందించినట్లు పేర్కొన్నారు. గతంలో ఆంజనేయులు పాల్పడిన నేరాలపై కేసులు నమోదు అయినట్లు గుర్తు చేశారు.



ఆదివాసీ హక్కుల పరిరక్షణకు యువత ఉద్యమించాలి

- జార్ఖండ్ ఆదివాసీ కార్యక్రమంలో ఏఎస్యూ జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్



గాదిగూడ, నవంబర్ 17(విజన్ ఆంధ్ర):జార్ఖండ్: జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించిన ఆదివాసీ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్ యు) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, యువత భవిష్యత్తు, సామాజిక చైతన్యం, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వ పరిరక్షణ తదితర అంశాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా పెందోర్ సంతోష్ మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, ప్రతి ఆదివాసీ బిడ్డకు నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలు, భాష, ఆచార వ్యవహారాలు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన భగవాన్ బిర్సా ముండా పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆదివాసీ సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం యువత ముందుండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఆదివాసీ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువతతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉ ందన్నారు. ఇలాంటి వేదికలు ఆదివాసీల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు హక్కుల సాధనకు, సమాజ భవిష్యత్తు కోసం సమష్టిగా కృషి చేసేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలం ఆదివాసీ నాయకుడు సీడం బాపూరావు,గేడం అమృతరావు,సర్పంచ్ గేడం శ్రీధర్, మెస్రం సంతోష్,కోట్నాక్ శ్రీరామ్,తొడసం దాత్తు తదితరులు పాల్గొన్నారు.

బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- జేసీకి వినతిపత్రం అందజేసిన జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్



మంచిర్యాల (క్రైమ్ రిపోర్టర్), నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి పక్షాన మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ.. నామినేటెడ్ పదవులు, కాంట్రాక్ట్, పారిశ్రామిక, ఔట్ సోర్సింగ్ రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయడంతో పాటు జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీల సామాజిక రక్షణ, భద్రత కోసం ప్రత్యేకంగా 'బీసీ యాక్ట్' తీసుకురావాలని, లక్ష కోట్లతో బీసీ సబ్ ప్లాన్తో పాటు ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
?స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా వర్గీకరించాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నాయకులు విన్నవించారు. అలాగే బీసీ ఫెడరేషన్లకు పాలక మండలి ఏర్పాటు చేసి తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శాఖపురి భీమ్ సేన్, జిల్లా కార్యదర్శి పెద్దన్న చంద్రకాంత్, ఎండి లతీఫ్, చలిమల అంజయ్య, దేవస్థానం నాగరాజ్, గగోరి రాజన్న, రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు

సింగరేణిలో కొత్త గనులు ప్రారంభించాలి

- 12వ వేతన ఒప్పందంపై వెంటనే చర్చలు జరపాలి

- జనవరిలో రెండో విడత కార్మిక బాట.. టీడీఎన్టీయూసీ నాయకుల ప్రకటన

బెల్లంపల్లి, నవంబర్ 17 విజన్ ఆంధ్ర : సింగరేణిలో నూతన బొగ్గు గనులు ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీడీఎన్టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. 2026 జూలై 1 నుంచి అమల్లోకి రావాల్సిన 12వ వేతన ఒప్పందంపై ఇప్పటివరకు చర్చలు ప్రారంభించకపోవడం పట్ల కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు. వెంటనే జేబీసీసీఐ స్థాయి కమిటీని ఏర్పాటు చేసి వేతన ఒప్పంద ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. మంగళవారం బెల్లంపల్లిలోని టీడీఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన రీజియన్ స్థాయి కార్యవర్గ సమావేశంలో నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నాలుగు లేబర్ కోడ్లతో



వేతన ఒప్పందాన్ని ముడిపెట్టకుండా కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి వేతనాలు, అలవెన్సులు ఖరారు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తమ సంఘం వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సింగరేణిలో కొత్త బొగ్గు గనులు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సొంతింటి పథకం, వారసత్వ ఉద్యోగాల సమస్యలు పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయడంతోపాటు సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని పేర్కొన్నారు.

పెండింగ్ కార్మిక సమస్యల పరిష్కారం కోసం 2027 జనవరి రెండో వారంలో సింగరేణి వ్యాప్తంగా రెండో విడత కార్మిక బాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలు కొనసాగిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టీ. మణిరాం సింగ్, ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, శాంతిఖని ఫిట్ కార్యదర్శి గడిపల్లి శంకర్, ఎస్ఆర్పీ ఏరియా అధ్యక్షుడు రఘుపతి, ఫిట్ కార్యదర్శి కర్నె శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, ఎస్.ఎస్. పాండే, మేకల నర్సింగ్, బొల్లు మల్లయ్య, బి. సత్యనారాయణ, మాదాసి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పెంటల నర్సాగౌడ్‌కు

ఘన సన్మానం

--పెద్దమల్లారెడ్డి పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా కంచర్ల గ్రామస్తుల అభినందనలు

భిక్కనూర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): పెద్దమల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్‌గా కంచర్ల గ్రామానికి చెందిన పెంటల నర్సాగౌడ్ ఎన్నికైన సందర్భంగా గ్రామంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరూ ఏకమై నర్సాగౌడ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామానికి చెందిన వ్యక్తి ఉన్నత పదవికి ఎన్నిక కావడంతో గ్రామస్తులంతా ఒకే వేదికపైకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వ్యక్తికి ఇచ్చే గౌరవం, గ్రామస్తుల మధ్య ఉన్న ఐక్యత, పరస్పర అభిమానం ఈ సన్మాన కార్యక్రమం ద్వారా మరోసారి వెల్లడయ్యాయని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఒక వ్యక్తిని గౌరవించడం అభినందనీయమని పలువురు అన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన పెంటల నర్సాగౌడ్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



కేంద్రాలు తెరిచారు.. కొనుగోళ్లు మరిచారు!

అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు.. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్

కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 17) కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించిన నాయకులు, అధికారులు ధాన్యం కొనుగోలు విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవాలకే పరిమితమయ్యాయి తప్ప, నేటి వరకు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడం రైతులను నిరాశకు గురిచేస్తోంది. కేంద్రాలు ప్రారంభమయ్యాయని సంతోషపడిన రైతులకు ధాన్యం విక్రయించుకునే అవకాశం లేకపోవడంతో ఎదురుచూపులే మిగులుతున్నాయి.ఒకవైపు పొలాల నుంచి ధాన్యాన్ని తీసుకొచ్చి



విక్రయించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయ పార్టీల నాయకులు కేంద్రాల ప్రారంభంపై చూపిన ఆసక్తి, ధాన్యం కొనుగోళ్లపై చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

పైప్‌లైన్ మరమ్మతులు చేశారు..

గుంతలు పూడ్చడం మరిచిపోయారా?

- హరిజనవాడ వాటర్ ట్యాంక్ వద్ద ప్రమాదకరంగా తవ్విన గుంతలు..

పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు!

-మరమ్మతులు పూర్తయినా అలాగే వదిలేసిన తవ్వకాలు

ప్రజలకు ప్రమాదంగా మారుతున్న గుంతలు..

-ఎప్పుడు పూడుస్తారంటూ కాలనీవాసుల ప్రశ్న

సర్పంచ్, పంచాయతీ ఈవో తక్షణమే స్పందించి పూడ్చాలని స్థానికుల డిమాండ్

భిక్కనూర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలోని హరిజనవాడ వాటర్ ట్యాంక్ వద్ద తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల పేరుతో తవ్విన గుంతలను పూడ్చడం మరిచిపోయారా? అంటూ కాలనీవాసులు గ్రామపంచాయతీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేసినప్పటికీ తవ్విన గుంతలను యథాతథంగా వదిలేయడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

వాటర్ ట్యాంక్ సమీపంలో పెద్దఎత్తున మట్టి తవ్వి వదిలేయడంతో ఆ ప్రాంతం గుంతలమయంగా మారింది. రాళ్లు, మట్టి కుప్పలు, చెల్లాచెదురుగా పడిన వ్యర్థాలతో పరిసరాలు అస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి వల్ల అటుగా వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన మరమ్మతు పనులు అభినందనీయమే అయినప్పటికీ, పనులు పూర్తయిన తర్వాత తవ్విన గుంతలను పూడ్చి, పరిసరాలను యథాస్థితికి తీసుకురావాల్సిన బాధ్యత కూడా సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మరమ్మతులు చేయడంతోనే పనులు పూర్తయినట్లు కాదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఈ విషయంపై గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ ఈవో వెంటనే స్పందించి హరిజనవాడ వాటర్ ట్యాంక్ వద్ద తవ్విన గుంతలను పూడ్చి, మట్టిని తొలగించి ప్రదేశాన్ని సురక్షితంగా మార్చాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వీడి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

